# భగ్నజీవి

శ్రీ కొండముది రామకృష్ణ

శ్రీ........గారికి........నమస్కారాలు.

ఒక్కసారి పూర్వ పరిస్థితులన్నీ సింహావలోకనం చేసుకోండి. ఆనాడు మన వివాహానికి మన చుట్టూ వాతావరణం ఎన్నిపోకములు జేసింది? వాటి నన్నింటిని మనం ఎంత ఓర్పుగా ఓర్పుతో విన్నాం! మన పెండ్లి నిశ్చయం జరిగి....పెద్దలు సుముహూర్తం నిర్ణయించగానే....పార్వతీపోంగే ఆనందంతో మీరు వ్రాసిన ఈ ఉత్తరం కాదూ యింకా నా ఆశలు చావనీయక....నిత్యం మీ నుండి అటువంటి యింకో లేఖకోసం....స్వాతిచినుకుకు ముత్యపు చిప్పలా....ఎదురు చూస్తూ బ్రతికింప జేస్తోంది!

"ఈ ప్రపంచంలో నా కంటె అదృష్టవంతు డుండడేమో! నా జీవితంలో నీవు భాగస్వామినివి కాబోతున్నావని తెలుస్తుంటేనే....నా మనోసీమలో ఏవో భాష కందని భావాల పతంగాలు....ఆశల తరంగాలు.

నీ హృదయవనంలో మాత్రం ఆనంద సుందర మయూరాలు మనోహరంగా నర్తించడంలా? ఆశా కోకిలలు మధురంగా కోసరి కోసరి కూయడంలా?"

అని వ్రాసిన మీ అమృతలేఖిని నే డెందుకు మూగవోయింది? ఆ మధుర వాతావరణం నే డెందుకు విషపూరితమయింది? ఆ భావాలు నే డెందుకు విపరీతరూపం దాల్చాయి? అంతు తెలియని మీ ఆనందాన్ని ఆవిరి చేసిన నా అపరాధం తెలియపరచకుండానే నా హృదయాన్ని ఇలా శూలాలపై బాధిస్తున్న మీ కోపానికి మూలం ఏమిటి?

"మచ్చ ఏర్పడిన మగువను మా యింటికి తెచ్చుకొని మానమర్యాదలు కలిగిన మా కుటుంబానికి మచ్చ కలుగజేసుకుంటామా? పరువు ప్రతిష్ఠలు మంట కలుపుకుంటామా?" అన్నారట మీ నాన్న గారు....నా వాళ్ళతో.

"మచ్చ" అని మీ నాన్నగారు పేర్కొనడానికి కారణం....ఆనాటి "ఎగ్జిబిషన్ సంఘటన"....అనుకుంటాను. ఒక్కసారి మీ హృదయం విశాలం చేసుకుని ఆలోచించండి. అందులో నా అపరాధం ఏమిటి?

మీ నాన్నగారు వయసు మళ్ళినవారు. వారి మనస్తత్వం వేరు. వారి భావాలు వేరు. వారి సిద్ధాంతాల ప్రకారం స్త్రీ గడప దాటకూడదు. మనిషిగుడ్డ విడవడానికి వీలులేదు. అది యీనాడు ఎలా వీలవుతుంది? అంతమాత్రం చేత యీనాటి మహిళలు బజారు కెక్కి తైతక్కలాడాలని కాదు నా భావం. వంట చేయరాదని నే ననను.

అసలు ఆనాడు ఏం జరిగిందో మీరు విన్నారా?

పోయిన జనవరిలో యిక్కడ పది రోజులు పెద్ద ఎగ్జిబిషన్ జరిగిన సంగతి మీకు తెలిసిందేగా. ఒకనాడు నేను, మా సావిత్రి, సరోజిని, సుశీల అక్కడికి వెళ్ళాం. ఎగ్జిబిషన్ బ్రహ్మాండంగా ఏర్పాటయింది. జనం 'భీమా' మానినట్లు వచ్చారు. విజ్ఞానం, వినోదం కలగలిపిన చిత్ర విచిత్ర విషయాలు చూస్తుంటే మీరు కూడ ఆ ఎగ్జిబిషన్ తప్పక చూడాలని, చెప్పాలని బయలుదేరి రమ్మని......ఉత్తరం వ్రాయాలనుకున్నా. కాని ఆ భావన అంతలోనే అంతరించిందనుకోండి.

సూర్యాస్తమయ మవుతూంది. స్నేహితులం ఎటయ్యాం. చక్కగా చుక్కలు ఆవరిస్తున్నాయ్. ఆ జనసమ్మర్దంలో మెల్లమెల్లగా అడుగులు వేసుకుంటూ బయటకు వస్తున్నాం. నా మెడమీద ఎవరివో వ్రేళ్లు రాచుకున్నట్లయింది. ఎవరా?... అని గిర్రున వెనక్కి తిరిగాను. ఇంతలో ఎవరో నా మెడలోని నెక్లెస్ పట్టుకుని లాగుతున్నాడు. ఆవేశం ఆగింది కాదు. కోపం సరసరా తన్నుకొంది. నా చేతికి వచ్చిన చేతిని గ్రహించి చిత్రీకరించింది.... దెబ్బ స్థిరమైంది.

మా సుశీల కానిస్టేబుల్‌ను కేక వేసింది. పోలీసు అతణ్ణి పట్టుకున్నాడు. జనం అంతా మా చుట్టూ పోగయ్యారు. ఇంకా కొందరు పోలీసులు....యిన్‌స్పెక్టరు కూడా వచ్చారు. ఆ ఇన్‌స్పెక్టరు మావద్ద రిపోర్టు తీసుకున్నాడు.

ఇంతలో మా సావిత్రి ఒక గుర్రబ్బండి పట్టుకొచ్చింది. వెంటనే అందరం దానిలో ఎక్కి ఆనాటికి బ్రతుకుజీవుడా అని యిల్లు చేరుకున్నాం.

తర్వాత ఒక నాలుగు రోజులకు మాకు నలుగురికీ కోర్టు నుండి సమన్లు వచ్చాయి. కోర్టుకు హాజరయ్యాం. విచారణ జరిపి....ఒక మహిళను మానభంగం చేయడానికి ప్రయత్నించడం నేరంగా నిర్ణయించి ఆ 'స్కౌండ్రల్'కు ఏడు రూపాయలు జుల్మానా విధించారు....అంతేనా? స్త్రీ మానాన్ని ఏడు రూపాయలకే తూచిందన్నమాట ఆ న్యాయస్థానం!

ఈ సంఘటనతో రచ్చకెక్కడం జరిగింది. నలుగురి నోళ్ళలో నా పేరు నానింది. ఇందులో నా తప్పేముంది? తప్పంటూ వుంటే....ఆ సంఘటనకు కోర్టు....పోలీసు రిపోర్టు యివ్వడమే కదూ! స్త్రీకి స్వాభిమానం అవడం వలన వెంటనే ప్రతిక్రియ జరిపాం.

ఇన్నాళ్ళ నుండి ఆత్మాభిమానంతో ఉత్తరం కూడ వ్రాయలేకపోయాను. అనుక్షణం మీ రాకకోసం నిరీక్షిస్తూనే ఉన్నాను. ప్రతి టపాలోనూ మీ ఉత్తరంకోసం ప్రతీక్షిస్తూనే ఉన్నాను. ప్రతిరోజూ టపా వచ్చే వేళకు ఎంతో ఆదుర్దాగా ఎదురు చూస్తాను. పోస్టుమాన్ వస్తాడు; అనేకమయిన ఉత్తరాలు యిస్తాడు. ఆశగా వాటిని పరిశీలిస్తాను. అందులో....ఒక్కటయినా మీ నుండి రాకూడదా....అనుకుంటాను. తుదకు నిస్పృహ....నిట్టూర్పు. మళ్ళీ రేపటి భావం మనసులో పొడసూపుతుంది. తిరిగి ఆశలు రేకెత్తుతాయ్. ఆ నైజమే కదూ యీ నిరాశామయలోకంలో మానవుని మనుగడ సాగింప జేస్తోంది!




"శాస్త్ర చూచి నడుపు. అంత తొందరేమిటి?" అన్నాడు భర్త

శివుడు తన గళంలో గరళం దాచినట్లు.... దిగులు, దుఃఖం....నా ఎదలోనే దాచేను. ఈ వేదనా భారంతో ఏనాడో నా హృదయ భాండం బ్రద్దలవుతుంది. కాని సుదీర్ఘమయిన ఈ లేఖ కొంత ఉపశమనం కలుగజేయ కలదేమోనని నా ఆశ!

జరిగిన వాస్తవ సంఘటనను విపులంగా, వివరంగా వ్రాశాను. మీరు లోతుగా, న్యాయంగా ఆలోచించండి. ధర్మమనుకున్న దానిని ధైర్యంగా ఆచరించండి. ఎన్నడూ యింకొకరి భావాలకు దాసులు కాకండి. పెద్దల మాటలయినా మన జీవన మధుభాండా లలో విషం చిలకరించేవిగా ఉంటే... లక్ష్యపెట్టకండి.

ఇవేమిటి యీ ఆదేశాలు? ఎవ్వరివ్వ మన్నారు యీ ఉపదేశాలు?...అంటారేమో! ఆనాడే నా హృదయానికి మిమ్ము అధిపతిగా వరించుకున్నాను. నా సర్వస్వం మీరేనని విశ్వ సించాను. మీకంటె నాకు ఆత్మీయు లెవ్వరని? అందుకే యింత స్వతంత్రంగా వ్రాయగలుగు తున్నాను. నా హృదయ కుసుమమే తెరచి మీ ముందు ఉంచుతున్నాను. మరి, ఆ పుష్పాన్ని అనురాగంతో అందుకుని ఆద రిస్తారో! దయారహితంగా...కర్కశంగా ....హృదయశూన్యంగా....మీ పాద ఘట్టన లతో నలిపేస్తారో! నమస్తే.... మీ

శ్యామల.

మధు ఆ ఉత్తరం ఒకసారి చదివేడు. ఒక నిస్పృహ వహించేడు. రెండోసారి చదివేడు. యింకో వేడి నిట్టూర్పు గట్టిగా....వేడిగా బయల్వెడలింది. చివరిని జుట్టులోకి వేళ్లు పోనిచ్చి కిటికీగుండా అనంత విశ్వంలోకి దిగులుగా....దీనంగా....శూన్యంగా....హృదయమే పోగొట్టుకున్న పిచ్చివానిలా చూస్తూ నిలబడ్డాడు....ఆ కాగితాలు చేత్తో పట్టుకుని.

మూర్తి లోపలకు వస్తూ "ఏమిటిరా! అంత గాఢంగా పరికిస్తున్నావు?" అంటూ అతని ముఖంలోకి తొంగిచూచేడు. అతని వదన మండలంలో ప్రగాఢ నీలమేఘమాల....విశాల నేత్రాల్లో ఏదో దీర్ఘాలోచన పరంపర.

మధు చేతిలోని ఉత్తరాల కాగితాలు మూర్తికి అందించాడు.

"నే నిదివరకే చెప్పలేదూ?"....అన్నాడు మూర్తి పూర్తిగా చదివి మడుస్తూ.

"ఏమని?" నిర్లిప్తంగా మధు పెదవులు కదిలేయి.

"మీ నాన్న వెర్రి సిద్ధాంతాల గొడ్డలితో ఒక పవిత్ర నిర్మల హృదయం బ్రద్దలు చేయ వద్దని....అప్పుడప్పుడూ అక్కడికయినా వెళ్ళి చూసి వస్తూండరా....అని."

"లోకం వేలెత్తి చూపదటరా? అసలు ముందు మా నాన్న ఊరుకుంటాడూ?"

"ఓకే అబ్బాయీ! లోకులు కాకులురా. అనేకం అవాకులు చవాకులు కూస్తుంటారు. ఉన్నదానికీ, లేనిదానికీ చిలువలు, పలువలు పెంచి నానా హంగామా చేస్తారు. ప్రతిదీ పాటిస్తూ కూర్చుంటే మనం ఒక్కడుగు ముందుకు వేయలేం....ఇక మీ నాన్న విషయం అంటావా! కోడలు నయితే....పరాయమ్మ కన్నది కదా అని....లోకుల మాటలు విని

అలా అన్నాడు కాని...కోపగ నయితే అనగలడా?...అదంతా ఎందుకు గాని...నే చెప్పేట్టు చేయి...."

"ఏం చేయమంటావ్...నా మోహం!"

"నేస్తా పోయి ఒక నాటకరోజులు తీర్చ కేయి. తిక్కటకేసుకుని కూడదనూ? ఎనిమిదో రోజు మా ఇద్దరికోసం కబురు రాదూ?"

"ఓరేయ్! నీకు మతి పోతోందిరా. అప్పుడు అసలే నల్లబడ్డా నవ్వుతుంటారా.... భార్య చేతిలో కీలుబొమ్మని....స్త్రీలోలుడని...."

"నీకా, నాకా మతిపోతోంది? అనురాగంతో హృదయార్పణ చేసిన స్త్రీని ప్రేమించడం అపరాధమా? కట్టుకున్న భార్యతో కాపురం చేయడం దోషమా?"

"అది కాదురా బాబూ! నే చనేది. ఆమెను గురించి లోకం...."

"అందకే నే నవద్దనేది. అసలు అందులో ఆమెకు 'మచ్చ' ఏమయినా ఏర్పడటానికి వీలుంది. అంటే....ఈ ప్రపంచంలో మచ్చలేని వాళ్ళే ఉండరని ఘంటాపథంగా చెప్పొచ్చు. ఒక వారంరోజుల్లో ఎలాగూ మద్రాస్ పోయి రావాలనుకుంటున్నావుగా పిచ్చి పిచ్చి అనుమానాలు పెట్టుకోకుండా....వచ్చేటప్పుడు అక్కడ దిగి...కుమిలిపోయే ఆమె హృదయాన్ని కాస్త సముదాయించిరా. ఎంత ఆవేదన, ఆరాటం అనుభవిస్తోందో....ఆ ఉత్తరం చెప్పడంలా. ఇన్నాళ్ళ ఉపేక్షకు ఆమె క్షమాభిక్షను కోరుకో...తప్పు లేదులే."

"సరేలే....కానీ."

* * *

వచ్చే స్టేషన్లోనే మధు దిగాల్సి, రైలు మెల్లగా పోతోంది...మధు దృష్టిలో కాక పోతే ఎంతసేపటికి మరి స్టేషన్ రాదేం?

అతని హృదయం అత్తవారిల్లు చేరడానికి ఆరాటపడుతోంది. నేత్రాలు శ్యామల సందర్శనంకోసం తహతహ లాడుతూన్నయ్. చెవులామె మాటలు వినేటంతవరకు యింకే మాటలు వినబడనట్లున్నయ్. ఇన్నాళ్ళ నుండి ఏదో కట్టుబాటుతో తన హృదయం చంపుకుని....శ్యామలను కలుసుకోనందుకు.... అతని హృదయం ముక్కలైపోతోంది; పరిపరి విధాల పరితపిస్తోంది. ఆమెను తన గాఢ పరిష్వంగంలో యిముడ్చుకుని....ఆమె చుబుకం పట్టుకుని....తన యీ దీర్ఘ కాల వియోగానికి తన్ను క్షమించమని బ్రతిమాలుకోవాలని ఆరాటం.

అదేనామె విశాల ఉన్నత వక్షం మీదపడి సేదతీరుతున్నట్టూ....తన పాపం కరిగి కన్నీరై తన కళ్ళ వెంట కారుతూంటే....ఆమె తన పమిటచెంగుతో తుడుస్తూ...నవ్వించి ఓదారుస్తున్నట్టూ....ఏదేదో ఊహించుకుంటున్నాడు.

ఇంతలో రైలు ఆగిన ఊపునకు...ఒక్క ఊపుగా....తెప్పరిల్లి....రైలు దిగి గబగబా గేటు వేపు నడక సాగించేడు. ఇంతలో ఎదురుగా ఒక యువతి టకీమని తన్ను ఢీకొంది.

"కాస్త చూసి నడువు....అంత తొందరేమిటి?" ఆమె ప్రక్కనే వస్తున్న ఆమె భర్త కాబోలు అంటున్నాడు మెల్లగా. ఆమె సిగ్గుపడుతూ ప్రక్కకు తప్పుకొంది.

మధు పరధ్యానంగా వస్తూ ఎదురుగా వస్తూన్న ఆమెను గమనించలా. గబగబా రైలు ఎక్కాలని తొందరతో నడుస్తూన్న ఆమె అతన్ని గుర్తించలా. ఇందులో దోషం ఎవరిది? ఇపుడా ప్రక్కనున్న ఆమె భర్త.... అందుకు నిరసనగా....ఆమె నలా నిస్సహాయంగా....నిర్లక్ష్యంగా....నిర్దయతో వదిలి వెళ్ళిపోతే ఆమె గతి ఏం కావాలి? ఆమె బ్రతుకేమైపోతుంది?

"రిక్షా బాబూ!"

"జట్కా బాబూ....రిక్షాకంటె కిరాయి తక్కువ స్వామీ. గుఱ్ఱం గాలిలో తేలిపోతుంది బాబూ!"

అతని కిప్పుడు కావలసింది కిరాయి విషయం కాదు. అతని మనసు క్షణక్షణానికి ఆవేదనతో....ఆరాటంతో బరువెక్కుతూంది. వీలయినంత త్వరలో బరువు దించుకోవాలి.

"సైకిల్ రిక్షా బాబూ! ఇక్కడున్నట్లే యింటి దగ్గర దింపుతాను బాబూ...మీరు కండ్లుమూసి...తెరిచేలోపల బాబూ...." మధు మోహంలోకి చూస్తూ...రిక్షా తెచ్చి ముందాపేడు.

## అందుకే....

★

"ఊహూ! నేను ముఖం కడుక్కోను" అంటూ పిల్లవాడు మారాం చేశాడు.

"ఇలా రారా నాయనా, చూడూ! నా చిన్నతనంలో రోజుకు మూడుసార్లు ముఖం కడుక్కునేదాన్ని నేను" అని లాలించింది నాయనమ్మ.

నాయనమ్మ ముఖం ముడుతలు చూస్తూ పిల్లవాడు యిలా అన్నాడు:

"అవును, చూడూ అందుకనే నీ ముఖం ఎలా ముడుచుకుపోయిందో."

## ప్రియ సోదరీమణులారా!

నేను నర్సునుగాదు, డాక్టరునుగాదు, మీలాగే ఒక గృహిణిని. పెండ్లి అయిన ఒక సం॥ నకే నాకు భయంకరమైన "ల్యూకోరియా" (శ్వేతస్రావం) వ్యాధి వచ్చింది. నాకు సరిగా బహిష్టు అయ్యేదికాదు. అప్పట్లో ఒకే బాధ, నాకు శ్వేతస్రావం వలన రోజు రోజుకు బలహీనం అధికమై, రక్తం తగ్గినందున ముఖంలో కాంతిలేక, నిస్సత్తువ, వెన్నులోబాధ, తలనొప్పి అధికంగావుండేవి. వృధాగా నా భర్త వందల కొద్దీ ధనం నా కొరకు వ్యయపర్చినారు. ఈ విధంగా రెండు సం॥లు బాధపడ్డాను. అదృష్టవశాత్తు ఒక సన్యాసి భిక్షకు మా యింటికి వచ్చాడు. నా ముఖంచూచి "అమ్మా! నీవు అలా వుంటానికి కారణం ఏమని" అడిగాడు. నా కథ చెప్పగానే నా భర్తను పిలిచి, ఒక మందు యిచ్చినాడు. 15 రోజులు వాడగానే నాకు పూర్తి స్వస్థత చేకూరింది. ఈ మందును అది మొదలు అనేక వందల సోదరీమణులకు వాడినాను. అమోఘంగా పనిచేసింది. ఈ మందును అసలు ధరకే పంపుతున్నాను. నాకు లాభం అవసరంలేదు. దేవుడు నాకు సర్వం యిచ్చివున్నాడు. ఎవరైనా యీ జబ్బుతో బాధపడుతుంటే వెంటనే నాకు వ్రాయండి, స్వయంగా తయారుచేసిన మందును వి. పి. పి. ద్వారా రు. 2-14-0 లకు పంపుతాను. పోస్టేజి ప్రత్యేకం.

గమనిక: నాకు ఈ మందు మాత్రమే తెలుసు. ఇతర విషయములు వ్రాయవద్దు

BIBI CHARAN PIARI (A.P.W.) NAKODAR, (Punjab).

## విలువ

"ఆమెకు బొట్టనవ్రేలు పోయినంత మాత్రానికి వెయ్యి రూపాయలు పరిహారం యివ్వటం చాలా విపరీతంగానే వుంది" అన్నాడొకడు.

"అవును. ఆ వ్రేళ్ళక్రిందే ఆమె తన భర్తను వుంచగలిగేది" అన్నాడు మరొకడు.

సైకిల్ రిక్షావాలా అతని మనసే తెలుసుకున్నట్లున్నాడు. మధు మోహంలోనే మనసు ప్రతిబింబిస్తోందేమో!

మధు రిక్షాఎక్కి కూర్చున్నాడు. రిక్షా వేగంగా పోతోంది. గాలిని చీల్చుకుంటూ పోతూంది. అతని గుండె అంతకంటె వేగంగా దడదడ లాడుతూంది. అతనిలో ఏవేవో ఆలోచనలు గుండెను ముక్కలు ముక్కలుగా కోసేస్తున్నాయ్.

"ఏదైనా పోనీయమంటారా బాబు."

మధు చెప్పేడు. అతడు చెమటలు తుడుచుకుని...యింకా వేగంగా తొక్కుతున్నాడు.

ముద్దుగా మారుతానికి విడిపడిపోయే మేఘంలా...మధు ధైర్యం చెదిరిపోతూంది. ఏమిటో అతని మనస్సులో మనశ్శంకా పిశాచాలు వికటాట్టహాసం చేస్తున్నాయ్. మనసు పాపలాగా జారిపోతోంది.


బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్ల వెంట్రుకలను పోగొట్టును
రంగులను చూచి మోసపోవద్దు అది తాత్కాలికము. మా సువాసన గల "మిస్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవ నిచ్చును "ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల దాసియుడు "జ్ఞాపకశక్తి"ని, కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు 9-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు 5-0-0, 3 సీసాలు రు 12,- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 7-0 3 సీసాలు రు 18,-ఇది పనిచేయదని నిరూపించిన రు 500/-
BIHAR LABORATORIES,
(51) P.O., Rajdhanwar (H. Bagh).


ఏమిటి యిదంతా? శ్యామల తన్ను మన్నించదా? ఇన్నాళ్ళ తన నిర్లక్ష్యానికి నిష్కృతి లేదంటూ నిరాకరిస్తుందా?

విడిపడిపోయే మనోధైర్య మేఘ ఖండాలు ఒక్కచోట చేర్చాలని మధు విశ్వప్రయత్నం!...అయినా ఫలితం పరాజయం.

రిక్షావచ్చి వాకిలి ముందు ఆగింది.

హాహాకారాలు....ఆర్తారావాలు. ఇల్లు గగ్గోలుగా ఉంది....ఏడుపులతో....పెడబొబ్బలతో.

రిక్షా దిబ్బలిచ్చి....మధు లోపలికి అడుగు పెట్టాడు అంతా అయోమయంగా ఉంది. అతని రాకతో రోదనలు మిన్నంటేయ్.

"ఏమయింది?" అడగా లనుకున్నాడు. కాని ఆ మాటలు బయటికి పెగలలేదు. అయినా ఎవరూ....అంతమంది ఉండీ....ఒక్కరూ తనకు చెప్పరేం కారణం?

తన శ్యామల.... తన జీవనజ్యోతి....తన జీవిత మార్గదర్శి....క్షేమమే కదా!

ఇంతలో రివ్వున ఒక బలవంతుడయిన విలుకాడు విసిరిన బాణంలా....ఒక పెద్ద గాలి దుమారంలా....ఒక మానవాకారం మధు సమీపంలో భూమ్మీదపడి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ఎవరికీ మూర్తీభవించిన దుఃఖం? ఆకారం దాల్చిన రోదన?

మధు అత్తగారు! శ్యామల తల్లి!!

"మమ్మల్ని నడిసముద్రంలో ముంచిపోయింది బాబూ...." ఇక ఆమె స్వరం పెగలేదు. గొంతు ఎవరో నొక్కుతూన్నట్టుంది.

ఆ దుఃఖారావం....ఆ ఆర్తనాదం....దిక్కాంతరాళాలకుపోయి....మళ్ళీ పది దిక్కుల నుంచి పదింతలుగా ప్రతిధ్వనించింది. ఎంత ఆవేదన ఆ ఆరావంలో! ఎన్ని కొండల బరువు గుండెలు చీల్చుకువచ్చిన ఆ స్వరంలో!

మధు హృదయం బ్రద్దలయి పోయింది. మొదలు నరికిన చెట్టులా కూలబడ్డాడు.

"నా శ్యామల ఎక్కడ?" తడి ఆరిపోయిన అతని పొడి గొంతుక నుండి బయటకు దూకిన మాటలవి.

"ఎక్కడా? వల్లకాటిలో....అసలు 'నా శ్యామల' అంటానికి నీకు హక్కు ఎక్కడిది? బ్రతికున్నాళ్ళూ దాని మొహమయినా చూశావు కాదు....దానికేం? 'అమ్మ నాకే?' దాని కష్టాలు చూడలేక యీ నికృష్ట లోకంలోంచి తీసుకుని పోయింది. కాకపోతే చనిపోవచ్చిన వాళ్ళంతా మన్నించారా?... ప్రాణాలు పోయేటప్పుడు కూడా ఎంతగా కలవరించిందని? 'ఆయన వచ్చేరా అమ్మా?....ఆయన రాలేదు కదూ అమ్మా!' అంటూంటే గుండెలు తరుక్కుపోయేవి. మీరు మనుషులు కారు. పచ్చి రాక్షసులు. దాని ఉసురు మీకూ తగలకపోదు. మీరూ వేదనతో రోదించి రోదించి చావకపోరు."

ఓ ముసలి ముత్తయిదువ ఆగలేక గలగలా దులిపింది.

ఒక్కొక్కమాట ఒక్కొక్క సమ్మెటపోటై....మధు గుండెలను చితకబాదివేసి....ఆ మాటలన్నీ వినగలిగినంతే. ఏ మాటలూ వినే ఓర్పు నశించింది. అతనిలో చైతన్యమే యింకిపోయింది.

తనువు పడికోసం....ఎన్ని ఆలోచనలతో....ఎన్ని ఆశలతో....ఆ వేదన అణుచుకోలేక....ఆరాటం ఆపుకోలేక వచ్చేడో....ఆ శ్యామల....తన ఆశాజ్యోతిని ఆర్పేసి....ఊహాలతను మూలచ్ఛేదంచేసి....నిర్మించుకున్న భవిష్య జీవితసౌధాన్ని పేకముక్కల మేడచేసి....దాని అడుగు ముక్క లాగేసి ఎక్కడికి వెళ్ళింది? ఎందుకు పోయింది?

"శ్యామలా...." గొంతు చించుకొని పిలిచేడు. గుండెలు పగిలేలా అరిచేడు. ఆ రోదనతో రోదసి ప్రతిధ్వనించింది.

శ్యామల మారు పలకలా. అసలు ఎక్కడుంది శ్యామల? ఎక్కడున్నా పలుకుతుందని మధు నమ్మకం! ఏదో పిచ్చి అనుకుంటూ అడ్డంగా పోయింది.

మధు ఒక్క పరుగులో చేరుకున్నాడు శ్మశానం. శవం భగ భగ మండుతూంది. భగ భగ మెరుస్తూంది పసరు ప్రకృతి భయంకర కాంతితో. మంటలు మిన్నంటుతూన్నయ్. పొగలు విశాల గగనాన్ని కప్పేస్తున్నయ్.... మధు హృదయం సయితం ఆ మంటల్లోకే పరుగుతీసింది.

శూన్య హృదయంతో ఒక వృక్షఛాయలో కూలబడి పోయేడు....పక్షం విరిగిన పక్షిలా. అతని నేత్రాలు ఆ మంటల్లో దేన్నో వెదుకుతూన్నయ్.

ఏముంది అక్కడ?

అంతా అయిపోయింది....ఓ పవిత్ర హృదయం అంతమయింది. ఓ లావణ్య లతామతల్లి దగ్ధమైపోయింది. బూడిద రాశి మాత్రం మిగిలింది....ఓ అందాల రాశికి బదులుగా.

ఎందరి సౌందర్యవంతుల....ఎందరి విద్యాశీలుర....ఎందరి కళాపూర్ణుల....ఎందరి కోటీశ్వరుల దేహాలు....యీ వల్లకాడులో యీ శ్మశాన వాటికలో తిరి తిరు శేషం లేకుండా బూడిద అయినారో కదా!

రగిలి....రగిలి మంటలు ఆరిపోయినయ్. ఆ చితాభస్మంలోంచి ఒక అస్పష్ట ఆకారం అస్పష్టంగా గోచరించింది. దీనంగా చూచింది....మౌనంగా నవ్వింది.

మధు నేత్రాంచలాల్లో నిలిచిన అశ్రుకణాలు తుడుచుకుని చూచే లోపల ఆ భస్మంలోనే లీనమై పోయింది. ★